


టీటీడీ వీజీవోగా ఎస్టీవీ రాంకుమార్



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా ఎస్టీవీ రాంకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటగిరి సమీపంలోని నైన్త్ బెటాలియన్ ట్రైనింగ్ కళాశాలలో డిఎస్పీగా పనిచేస్తున్న రాంకుమార్‌ను ప్రభుత్వం తిరుమలకు బదిలీ చేసింది. 2001లో రామ్ కుమార్ తిరుపతి ఈస్ట్ ఎస్సైగా సేవలందించారు. శాంతి భద్రత పరిరక్షించడంలో మంచి ఆఫీసర్‌గా గుర్తింపు పొందారు. త్వరలోనే తిరుమల వీజీవోగా రాం కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

గద్దుకాలం..

- నిధులు లేక ఎక్కడ అభివృద్ధి అక్కడే..
- కాంట్రాక్టర్లకు అందని రూ.55 కోట్ల బకాయిలు
- బ్లీచింగ్, ఫినాయిల్ కొనుగోలు చేయలేని పరిస్థితి
- కొత్త కమిషనర్‌కు సవాళ్లే..



ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నడులేని విధంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా అభివృద్ధి పనులు పిలవడమే కాకుండా ప్రజలు ఉన్నచోట అభివృద్ధి కార్యక్రమాలు తక్కువ చేసి మాస్టర్ ప్లాన్ రోడ్లకు అధికంగా ప్రధాత ఇవ్వడం.. 50 డివిజన్లో బడ్జెట్‌కి మించి పనులు పిలవడంతో నిధులు లేక నగరపాలక సంస్థ గడ్డుపరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. అభివృద్ధి పనులు చేయాలంటే నిధులు లేక సతమవుతుంది.. నగరపాలక సంస్థ ఏడాదికి ఆస్తి పన్ను రూపంలో 48 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. భవన నిర్మాణ పనులు అనుమతులు ఇవ్వడానికి ఏడాదికి 30 కోట్లపైనే ఆదాయం వస్తుంది. మున్సిపల్ షాపులు, ఇందిరా ప్రియదర్శిని మార్కెట్, పార్కింగ్ స్థలాల టెండర్లు సుమారు 5 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. వీటికి తోడు నీటి పన్నులు ప్రకటనల పన్నుల రూపంలో సుమారు అయిదు కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. దాదాపు కార్పొరేషన్ సుమారుకు 175 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది.

రాష్ట్ర కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కార్పొరేషన్‌కి రావడం లేదు. కేవలం స్మార్ట్ సిటీ నిధులు తప్ప ఇతర పథకాలకు కేంద్రం రాష్ట్రం నిధులు ఇవ్వడం లేదు. స్మార్ట్ సిటీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 428 కోట్లు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ నిధులు ఇవ్వకపోవడంతో ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయాయి. కార్పొరేషన్‌కు అన్ని ఖర్చులు పోను కేవలం 20 కోట్ల రూపాయలు మిగులుతుంది. ఆ 20 కోట్ల రూపాయలే 50 డివిజన్లకు అత్యవసరమైన పనులకు మాత్రమే టెండర్లు పిలిచి పనులు పిలిచేవారు. గత ప్రభుత్వ హయంలో ఇష్టం వచ్చినట్లు అభివృద్ధి పనులు చేపట్టారు. కేవలం బడా కాంట్రాక్టర్లకే బిల్లులు ఇవ్వడం జరిగింది. చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా అధికారులు రాజకీయ నాయకులు వారిని వాడుకుని వదిలేశారు.

గత ప్రభుత్వంలో కేవలం ఐదు మంది పెద్ద కాంట్రాక్టర్లకే బిల్లు ఎక్కువ మొత్తంలో చెల్లించి అధికారులు వారి దగ్గర భారీగా కమిషన్లు పొందారని ఆరోపణలు కూడా ఉన్నాయి. కార్పొరేషన్ మిగిలే 20కోట్ల రూపాయల్లో ఆచితూచి వాడుకోవాల్సి ఉంటుంది. అయితే కౌన్సిల్ వచ్చినప్పుడు నుంచి బడ్జెట్ గురించి టెండర్లు పిలిచి పనులు చేశారు. కాంట్రాక్టర్కు బిల్లు ఇవ్వకపోవడంలో సగంలో పనులు ఆపేశారు. కొంతమంది బడ కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించారు. ప్రస్తుతం నగరంలో ఏదైనా అభివృద్ధి పనులు చేయాలంటే కార్పొరేషన్ అధికారులు టెండర్లు పిలిచిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అత్యవసర పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కొంతమంది అధికారులు బినామీ కాంట్రాక్టర్లు అవతారం ఎక్కి పనులు చేసినట్లు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు దృష్టికి కూడా తీసుకెళ్లారు. నగరంలో వర్షాకాలం వస్తున్న కూడా బ్లీచింగ్, ఫినాయిల్ టెండర్లు పిలువకపోవడం దారుణం. టెండర్లు పిలిచి బ్లీచింగ్, ఫినాయిల్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు పారిశుధ్య విభాగానికి సంబంధించిన పొరకట్ట ఇతర సామాగ్రి కూడా అప్పటికప్పుడే కొనుగోలు చేసి తెప్పించుకునే పరిస్థితి వచ్చింది. నగరంలో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తున్నప్పటికి కూడా మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగు కాలువలు పూడిక పనులు చాలా ఆలస్యంగా చేపట్టారు. మురుగు కలలో కూడిక తీసేందుకు కూడా టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ల చేత పనులు చేయాల్సి ఉంటుంది. అయితే అధికారులు కొంతమంది కాంట్రాక్టర్లు ఎంపిక చేసుకుని వారి ద్వారా ఈ పనులు చేస్తున్నారు.

రూ.55 కోట్లు బకాయిలు..

రూ.138 కోట్ల పనులు పెండింగ్... తిరుపతి కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్లకు సుమారు 55 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి ఉంది. అందులో జనరల్ ఫండ్స్‌తో పాటు మాస్టర్ ప్లాన్ రోడ్లు ఇతర అభివృద్ధి పనులు సంబంధించిన బిల్లులు ఉన్నాయి. ఏడాదికి పది నుంచి 15 కోట్ల రూపాయల వరకే కార్పొరేషన్ టెండర్లు పిలిచి పనులు ఇవ్వాల్సి ఉంది బడ్జెట్‌కి మించి పనులు పిలవడంతో నిధులు లేక చాలా వరకు పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేదని పరిస్థితి వచ్చింది. దీంతో పాటు 135 కోట్ల రూపాయలు విలువ చేసే టెండర్లను కూడా పిలవడం జరిగింది. అయితే కాంట్రాక్టర్లు ఈపనులు చేసేందుకు సాహసించలేక పనులు చేసేందుకు ముందుకు రాలేదు. గత నాలుగు నెలల నుంచి ఎన్నికల షెడ్యూల్ కారణంగా బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు అధికారుల చుట్టూ తిరిగిన కేవలం తూతూమంత్రంగా బిల్లులు ఇచ్చినట్లు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లు మాత్రం కోట్ల రూపాయలు విలువ చేసే బిల్లులు ఇచ్చారని తమకు మాత్రం లక్షల్లో ఉన్న బిల్లులు మాత్రమే ఇవ్వడం వల్ల వడ్డీకి కూడా సరిపోదని కాంట్రాక్టర్లు అంటున్నారు.

అన్న క్యాంటీన్ పనుల కోసం..

అన్న క్యాంటీన్ల పనుల కోసం బతిమాలిన అధికారులు.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఎన్నికల్లో హామీలో ప్రకటించడం జరిగింది. తిరుపతిలో నాలుగు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారు. ఈ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. కాంట్రాక్టర్ల బిల్లులు పేరుకుపోవడమే ఓ పెద్ద సమస్యగా మారింది. అధికారులు కాంట్రాక్టర్లను బతిమాలి ఈ పనులను చేయిస్తున్నారు అది కూడా ముందుగా నామినేషన్ పద్ధతిలో పనులు చేపట్టి ఆ తర్వాత టెండర్లను వారికి ఇచ్చే విధంగా చేస్తున్నారు. దశలవారీగా బిల్లులు ఇస్తేనే అన్న క్యాంటీన్ పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు పట్టుబట్టారు దీంతో అధికారులు దిగిరాక తప్పలేదు.

కమిషనర్‌కు సవాల్..

నగరపాల సంస్థలు అభివృద్ధి పనులు చేయాలంటే ఖజానాలో నిధులు లేకపోవడం ఒక సమస్య అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదరణ అంతంత మాత్రంగానే ఉంది. నూతనంగా కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నారపరెడ్డి మౌర్య కార్పొరేషన్ ఖజానా చూసి అవాక్కైనట్లు తెలుస్తుంది. నగరంలో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులతో పాటు జనరల్ ఫండ్స్‌లో చేపట్టిన కొన్ని అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పనులు చేయాలంటే నిధులు కావాలి కార్పొరేషన్ ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలకు నిధులు కేటాయిస్తే కొంతవరకు ఉపశమనం కలుగుతుంది. లేదంటే ఉన్నదాంట్లోనే సర్దుకుని చేయాల్సి వస్తుంది. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది దీన్ని బాగు చేయాలంటే సుమారు 150 కోట్ల రూపాయలు ఆదాయం కావలసి ఉంటుంది. నగరపాలక సంస్థకు అంత స్తోమత లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తిరుపతి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను కొత్త డ్రైనేజ్ సేఫ్టీ అందుకు నిధులు ఇవ్వాలని నగర ప్రజలు కోరుతున్నారు. తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి గత కౌన్సిల్ సమావేశంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొత్త కనెక్షన్ తీసుకురావడానికి ప్రతిపాదనలు ఇస్తే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ డిజైన్ పనులతో పాటు అంచనాలు తయారు చేసి ఇంజనీరింగ్ అధికారులు ఇవ్వాల్సి ఉంది ఏది ఏమైనా తిరుపతి నగర అభివృద్ధి కమిషనర్‌కు సవాల్‌గానే మారింది.

స్కీం వర్కర్లపై..

గతం కన్నా వేధింపులు మిన్న..

- వేధింపులు మానకుంటే ఉద్యమం ఉధృతం - ఆర్డీవో కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల నిరసన



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: 'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు' మా పరిస్థితి తయారైందనీ, గత వైసీపీ ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలోనే రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని స్కీం వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాజకీయ వేధింపులకు స్వస్తి పలకకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామనీ, మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ సంఘాల స్కీం వర్కర్ల నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులను రాజకీయ వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు స్కీమ్ వర్కర్లను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారనీ, వారికి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా సహకరించడం సిగ్గు చేటు అన్నారు. ఇటీవల శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం, ఎంపేడు అంగన్వాడి కార్యకర్తలు స్థానిక అధికారి పార్టీ నేతల వేధింపులు తాళలేక ఆస్పత్రి పాలైతే శ్రీకాళహస్తి సీడీపీవో పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. పైగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అంగన్వాడీల పై వేధింపులకు దిగడం బాధాకరమన్నారు. ఇలాగైతే సిడిపిఓ చట్టపరమైన చర్యలకు గురిగాక తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీల జోలికొస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదనీ, వారి అంతు తేలుస్తామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల సాధనకు సమ్మె బాట పట్టిన స్కీమ్ వర్కర్లకు కూటమినేతలు సంఘీభావం ప్రకటించిన సంగతిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య గుర్తు చేశారు. టెంట్ల వద్దకు వెళ్లి మా ప్రభుత్వం వస్తే మీ కోర్కెలను తీర్చడమే కాకుండా, రాజకీయ వేధింపులు కూడా లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తి నియోజకవర్గం లో స్కీం వర్కర్లపై పెద్ద ఎత్తున రాజకీయ వేధింపులు మొదలయ్యాయని వాపోయారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యేకి తెలిసి కూడా మౌనం వహిస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే స్పందించి స్కీం వర్కర్ల పరిధిలోకి వచ్చే అంగన్వాడీలు, ఆయాలు, ఆశాలు, సంఘమిత్రలు, క్షేత్ర సహాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాలల ఆయాలపై రాజకీయ వేధింపులు లేకుండా అడ్డుకట్ట వేయాలని కోరారు. ఆశ వర్కర్ల జిల్లా గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకులు ధనమ్మ, భాగ్యలక్ష్మి, రేవతి, సౌజన్య, రాజేశ్వరి, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, హరినాథ్, రంగయ్య, సంక్రాంతి వెంకటయ్య, నాగరాజు, వెంకటేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సీఏ ఫౌండేషన్ ఫలితాలలో..

ఎమరాల్డ్స్ విజయకేతనం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ వారు ఈ నెల 29వ తేదీన విడుదల చేసిన సీఏ ఫలితాలలో ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగరవేశారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. స్థానిక ఎల్ఐసి రోడ్డు లోని ఆకళాశాల ప్రాంగణంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విడుదలైన సిఏ ఫలితాలలో తమ విద్యార్థులు రాధిక, ప్రణవ్, సుశీలేంద్రరావు, లిఖిత్, సరిత అత్యధిక మార్కులు సాధించి పేపర్లుగా నిలిచారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. వారికి సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

5 లోపు అన్న క్యాంటీన్ల

పనులు పూర్తి కావాల్సిందే...

వినాయక సాగర్‌ను శుభ్రంగా ఉంచండి.. కమిషనర్ నారపురెడ్డి మౌర్య



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ పరిధిలో పునఃప్రారంభానికి సిద్ధం చేస్తున్న అన్న క్యాంటీన్ల పనులు ఆగస్ట్ 5లోపు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తెల్లవారుజామున రాజన్న పార్కు సమీపంలోని మస్టర్ గది వద్ద ఉద్యోగుల హాజరు నమోదును కమిషనర్ పరిశీలించారు. అందరూ టైం ప్రకారం విధులకు హాజరు కావాలని, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్వీమ్స్ కూడలి, న్యూబాలాజీ కాలని, ముత్యాలరెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్న క్యాంటీన్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ వద్ద గల 5 ఎంఎల్‌డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మురుగునీరు శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం వినాయక సాగర్ ను సందర్శించి వాకర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 5 లోపు అన్నా క్యాంటీన్లు ప్రభుత్వం సూచనల మేరకు అన్ని హంగులతో సిద్ధం చేయాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని ఆగస్టు 15వ తేదీ అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరగాలని ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్‌లో మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సాగర్‌లో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే శుభ్రం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈలు మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

రూ.113.17 కోట్లు పంపిణీకి చర్యలు: కలెక్టర్

జిల్లాలో 2,67,772 మంది లబ్ధిదారులకు
ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఇంటి వద్దకే..

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: జూలై నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఆగస్ట్ 1న ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాంకేతిక కారణాలవలన మిగిలిపోయిన వారికి 2న పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు 1వ తేదీన వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 2,67,772 మంది లబ్ధిదారులకు సుమారు రూ.113.17 కోట్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు, డప్పు కళాకారులకు రూ.3 నుంచి 4 వేల వరకు పెంచడమైనదని, అలాగే వికలాంగుల పెన్షన్లు రూ.3 నుంచి 6 వేల వరకు పెంచడమైనదని, డిఎంహెచ్ఓ పెన్షన్లు రూ.5 నుంచి 10వేల వరకు పెంచడమైనదని, ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5 నుంచి 15వేల వరకు పెంచడమైనదని తెలిపారు. ఆగస్ట్ 1న ఉదయం 6 గంటల నుండి సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తారని అదే రోజు 99శాతం తగ్గకుండా పూర్తి చేయాలన్నారు. సాంకేతిక కారణాల వలన ఇంకనూ మిగిలిపోయిన వారికి 2వ తేదీన పంపిణీ చేస్తారని, పెన్షన్ లబ్ధిదారులు అందరూ 1 వ తేదీనే ఎవరి ఇంటి వద్దనే వారు ఉండి పెన్షన్ తీసుకోవాలని, బయట గ్రామాలకు వెళ్ళిన వారు కూడా 1వ తేదీన తమ పెన్షన్ ఉన్న గ్రామాలలో తమ ఇంటి వద్ద వుండి పెన్షన్ తీసుకోవాలని తెలిపారు. సదరు అంశాన్ని గ్రామాల్లో టామ్ టామ్, మైక్ ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని, పెన్షన్ లబ్ధిదారులు ఎవరూ సచివాలయ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఆలయ ప్రతిష్ట పెంచేలా ప్రత్యేక ప్రణాళిక: ఎమ్మెల్యే బొజ్జల



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రతిష్ట పెంపొందించేలాగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆలయ పరిపాలనా భవనంలో ఎమ్మెల్యే బుధవారం ఆలయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ముక్కంటి దర్శనార్థం సుదూర తీరాల నుంచి శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి భక్తులకు ఎవరైనా ఇబ్బందులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు డిజిటల్ మనీతో టికెట్లు కొనే విధంగా కార్యాచరణ చేపడుతామని చెప్పారు. రేణిగుంట విమానాశ్రమంలో శ్రీకాళహస్తి దేవస్థాన సంబంధించిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామనీ, దేవస్థానానికి వచ్చే భక్తులు ఎయిర్‌పోర్ట్ నుండే ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకుని నేరుగా దేవస్థానానికి వచ్చి రాహుకేతు పూజలు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. రాహు కేతు పూజలు రోజుకి 50,000 పెరిగే విధంగా కార్యాచరణ చేపడుతున్నామనీ, డోనర్స్‌తోపాటు సెలబ్రేటిలను తీసుకుని వచ్చి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భవనాలను నిర్మిస్తున్నామని, తద్వారా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కలిగించే విధంగా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఆలయానికి విద్యుత్ బిల్ అధికంగా వస్తుందనీ, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆలయానికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తిని చేసుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. అత్యంత పురాతనమైన గుడిమల్లం ఆలయం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా తెలియజేసే విధంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పత్రికలు, మీడియాల ద్వారా ఈ పర్యాయం ప్రచార నిర్వహణ ఉంటుందన్నారు.

తిరుమలవాసులకు త్వరలో సచివాలయం

భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ఆరణి



ప్రజాశక్తి- తిరుమల: బాలాజీనగర్‌లో సచివాయలం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమిపూజ నిర్వహించారు. రూ.50లక్షలతో సచివాలయం నిర్మాణం కానుంది. భూమిపూజ అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తిరుమలలో సచివాలయం ఏర్పాటు కానుండటం శుభపరిణామమని అన్నారు. సచివాలయం అందుబాటులోకి వస్తే తిరుమలవాసులకు ప్రభుత్వసేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. తిరుమల నుంచే సిఎం చంద్రబాబు నాయుడు ప్రక్షాళన ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. తప్పు చేసిన వాళ్లకు శిక్ష తప్పదని ఆయన పునరుద్ఘాటించారు. కాగా జనసేన సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. పదివేల క్రియాశీలక సభ్యత్వం టార్గెట్ పెట్టుకోగా ఇప్పటికే పద్నాలుగు వేల మంది సభ్యత్వం, రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. జనసేన అధ్యక్షులు క్రియాశీల సభ్యత్వ నమోదును ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. కావున పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతిపరులు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకుని పవన్ కళ్యాణ్‌ను బలపరచాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన తిరుమల అధ్యక్షులు పగడాల మురళి, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, జీవ, సుధా, రమణ, కుమార్, బాలు, విఘ్నేష్, భాస్కర్, పాండు, టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, దంపూరి భాస్కర్ యాదవ్, రాజు యాదవ్, శివ షణ్ముగం పాల్గొన్నారు.

బాలికపై వృద్ధుడి లైంగిక దాడి

ప్రజాశక్తి- ఓజిలి

ఒకటో తరగతి చదువుతున్న గిరిజన బాలికపై వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓజిలి మండలం పున్నేపల్లి దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినిపై 50 సంవత్సరాల కామంధుడు లైంగిక దాడికి పాల్పడటంతో బాలిక భయంతో కేకలు వేసింది. కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవిబాబు నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

జిల్లాలో పలువురు డీఎస్పీలు బదిలీ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లాలో పలువురు డిఎస్పీలు బదిలీ అయ్యారు. చంద్రగిరి పిటిసిలో విధులు నిర్వహిస్తూ హెడ్‌కోటర్ అటాచ్డ్‌గా ఉన్న ఎం.రాజారావు విజయవాడ నార్త్ ఏసిపిగా, చంద్రగిరి పిటిసి డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావును నెల్లూరు రూరల్, శ్రీకాళహస్తి ఎస్డిపిఓ బి.ఉమామహేశ్వర్ రెడ్డిని హెడ్ కోటర్కు, చంద్రగిరి ఎస్‌డిపిఓ సి.శరత్ కుమార్‌ను హెడ్ క్వార్టర్ కు, తిరుపతి డిఎస్పీకే రవి మనోహర్ ఆచారిని సిఐడి కి, సిఐడి డిఎస్పి పి.శ్రీనివాసులను డోన్ ఎస్డిపిఓగా, నెల్లూరు సిఐడి అటాచ్డ్ క్రైమ్ డిఎస్పి కే.రామకృష్ణ చారిని తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీగా, తిరుపతి ఇంటెలిజెన్స్ డిఎస్పి బుక్కే మురళిని పులివెందుల ఎస్డిపిఓగా, తిరుమల డిఎస్పి కే.శ్రీనివాసచారిని కర్నూల్ డోన్ డిఎస్పీగా, వి.అప్పా దిస్ అటాచ్డ్‌గా ఉన్న ఎస్ఆర్.హర్షితను తిరుపతి డిఎస్ఆర్పిగా, తిరపతి డిఎస్ఆర్పిలో పనిచేస్తున్న సాను సైన్‌ను విజయవాడ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఒకటి, రెండు రోజులు బదిలీ అయిన వారు వారివారి స్థానాల్లో బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి- క్యాంపస్: ఎంబిఏ విద్యార్థులకు ఆగస్ట్ 1వ తేదీ నుంచి పరీక్షలు ఉన్నందున హల్ టికెట్స్ ఇవ్వకుండా ప్రిన్సిపాల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇలాంటి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలనీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం ఎదుట బైటయించారు. కోర్స్ ఫీజులు పూర్తిగా కడితేనే హల్ టికెట్స్ ఇస్తామని చెప్పడం సిగ్గు చెటని ఎస్ఎఫ్ఐ నాయకులు వాపోయారు. ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా ఎలా కట్టాలని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని ఫెండింగ్‌లో ఉంది ప్రభుత్వం పూర్తిగా ఇస్తే తప్ప చెల్లించలేని పరిస్థితి అని, ఇలాంటి పరిస్థితిలో పరీక్షలు రేపు పెట్టుకొని ఎలా అంత ఫీజులు చెల్లించాలని వారు మండిపడ్డారు. పరీక్ష ఫీజులు కట్టిన ప్రతి విద్యార్థికి హాల్ టికెట్స్ ఇవ్వాలని లేనిపక్షంలో రేపు జరగబోయే పరీక్షలు అన్నింటినీ అడ్డుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు స్పందించి అందరికీ హల్ టికెట్స్ ఇచ్చి పరీక్షలు రాపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన కార్యక్రమం విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరేంద్ర, వినోద్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, నాయకులు మాధవ్ కృష్ణ, తేజ, వీరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నివేదికలు సిద్ధం చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ముఖ్యమంత్రి కలెక్టర్ల సమీక్ష ఆగస్ట్ మొదటి వారంలో ఉన్న నేపథ్యంలో మునిసిపల్ కార్పొరేషన్, పరిశ్రమలు, పర్యాటక తదితర ముఖ్యశాఖల అధికారులు నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆగస్ట్ మొదటి వారం ముఖ్యమంత్రి కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై మునిసిపల్ కార్పొరేషన్, పర్యాటకశాఖ, పరిశ్రమలశాఖ, రెవెన్యూ తదితర శాఖలపై సమీక్షిస్తూ పవర్ ప్రెజెంటేషన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, జెడి పరిశ్రమలశాఖ అధికారి ప్రతాప్, జడ్ఎం ఏపీ ఐఐసి చంద్రశేఖర్, ఎస్డిసి నరసింహులు, సంచాలకులు పర్యాటకశాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటి వద్దకే పింఛన్లు: ఈవోఆర్‌డి


పంచాయతీ కార్యదర్శులకు పింఛను, సూచనలు ఇస్తున్న ఈవోఆర్‌డీ లక్ష్మీదేవి

ప్రజాశక్తి - సోమల: మండలంలోని 15 పంచాయతీ పరిధిలో ఆగస్టు ఒకటవ తేదీ గురువారం సామాజిక పింఛన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయనున్నట్లు ఈవోఆర్‌డి లక్ష్మీదేవి బుధవారం తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఆమె ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు. ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించి వంద శాతం పూర్తయ్యేలా చూడాలని లబ్ధిదారులు ఎవరైనా ఇతర ప్రాంతాల్లో ఉంటే వారిని రప్పించి వారికి పింఛన్లు పంపిణీ చేయాలని ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. మండలంలో మొత్తం 7,321 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని వీరికి మొత్తం మూడు కోట్ల 9 లక్షల 3,500 రూపాయలు పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ పరిధిలోని దిద్దివారిపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజరు హరిత బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం, పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోందని దీన్ని అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా పంపిణీ చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని పెంపొందించాలని కోరారు. కోడిగుడ్లు, పౌష్టికాహారం, విద్యార్థుల తల్లులకు, గర్భిణులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు.

గంగయ్య అంకిత భావంతో సేవలందించారు..


గంగయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -విజయపురం: ఉపాధ్యాయుడు గంగయ్య అంకిత భావంతో సేవలు అందించారని మండల విద్యా శాఖ అధికారి హరి ప్రసాద్ వర్మ పేర్కొన్నారు. విజయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా బుధవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామల మాట్లాడుతూ గంగయ్య అంకిత భావంతో 28 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట కృషి చేశారని ఎంతో మంది విద్యార్థుల అభివృద్ధికి కారకులయ్యారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు గంగయ్యను ఘనంగా సత్కరించారు.

పంట సాగుపై యాజమాన్య పద్ధతులు పాటించాలి: ఏవో

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పంట సాగుపై యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. బుధవారం బంగారుపాలెం మండలంలోని టేకుమంద లో వేరుశనగ పంట పొలంలో కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ వేరుశనగ పంటలో అవలంబించవలసిన మెలైన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు తెలియజేశారు. ఇందులో భాగంగా విత్తన మోతాదు, విత్తన శుద్ధి, పూత దశలో జిప్సం వాడకం, ఎరువులు, ఆకర్ష పంటలు వేయడం వల్ల కలుగు ఉపయోగాలను పొలంబడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి సాదరయ్య, టేకుమంద రైతు సేవాకేంద్రం గ్రామవ్యవసాయ సహాయకులు స్వాతి, టేకుమంద పంచాయతి కార్యదర్శి చెంగల్రాయలు, గ్రామ రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -గుడిపల్లి : గుడిపల్లి మండలంలోని ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు బుధవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయవాడలో చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. గుడిపల్లి మండలంలో 13 మంది ఎంపీటీసీలు ఉండగా ఇందులో గతంలో శెట్టిపల్లికి చెందిన ఎంపీటీసీ అధికారంలో ఉన్నప్పుడే టిడిపిలో చేరారు. దీంతో సుమారు ఏడుగురు ఎంపీటీసీలు వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు... ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు టిఎం బాబు నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బెట్టప్ప నాయుడు, మాజీ సర్పంచ్ హిమంబర్ గౌడు పాల్గొన్నారు.

ఇంటింటికి తాగునీటి కుళాయి..

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని గుండిగల్లు పంచాయతీ దళితవాడలో కొన్ని సంవత్సరాలుగా ఉన్న తాగునీటి సమస్యను గ్రామానికి చెందిన యూత్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సొంత నిధులతో దళితవాడ తాగునీటి సమస్య పరిష్కరించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జయసింహ పాల్గొన్నారు.

రేపు కారు వేలం: సీఐ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అక్రమ మద్యం తరలింపులో పట్టుబడ్డ కారును రేపు వేలం వేనున్నట్టు సిఐ లక్ష్మయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ , జిల్లా స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేర బంగారుపాళ్యం పోలీసు స్టేషన్ పరిధి లో మద్యం కేసులో పట్టుబడి సీజ్ చేసిన ఒక కారును శుక్రవారం ఉదయం బంగారుపాళ్యం పోలీసు స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగినవారు తగు ప్రవేశ రుసుం చెల్లించి బహిరంగ వేలం పాటకు హాజరు కావచ్చని తెలిపారు.

జోరుగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల కేంద్రంలో పెద్దపంజాణి పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గ్రీన్ అంబాసిడర్స్‌తో గ్రామ పరిసరాలను బుధవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పరిరక్షణపై దృష్టి సారించామని తెలిపారు.

అభివృద్ధికి అధికారులు సహకరించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న శ్మశాన వాటికల సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి తమ సిద్ధంగా వున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు సరైన నిధులు లేక గ్రామీణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఈ దఫా అలాంటి పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి- కుప్పం : కుప్పం ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ డిపో కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.సుబ్రమణ్యం బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యంను ఆర్టిసి కుప్పం డిపో ఉద్యోగులు ఘనంగా శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఆర్టీసీ లో ఉద్యోగం చేయడం తనకు ఎంతో ఆనంద దాయకంగా ఉన్నదని ఇన్నేళ్లు విధుల నిర్వహణకు సహకరించిన ఆర్టీసీ కుప్పం డిపో సహా ఉద్యోగులకు, ఉన్నత అధికారులకు అయన తన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు లాభ సాటి వ్యవసాయానికి కృషి చేయాలి
- కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాశక్తి -రామ కుప్పం: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్, కడా పీడీ వికాస్ మర్మత్ తో కలిసి రామ కుప్పం మండలం లో "ఉద్యాన రంగంలో విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు" పై రైతులతో బుధవారం అవగాహన సదస్సు ను ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక, అభివృద్ధి సంస్థ పీడీ శ్రీనివాసులు,ఎల్ డి ఎం హరీష్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధు సూదన్ రెడ్డి, బ్యాంకర్లు పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం తో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలా మంది రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఆధార పడి జీవనం చేస్తున్నారని, రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకు అవసరమైన ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందడం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు గల పథకాల గురించి అవగాహన తో పాటు పండించిన పంట లకు మంచి మార్కెట్ సౌకర్యం తదితర అంశాలన్నింటిపై అవగాహన అవసరమన్నారు. ఈ అవగాహన నిమిత్తం నేడు రైతులకు మేలు చేకూరేలా అన్ని సంబంధిత శాఖలతో కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. తద్వారా రైతులు లాభం చేకూరుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో వైవిధ్య భరితమైన వాతావరణం కలదని, 18 రకాల ఉద్యాన పంటలతో పాటు 12 రకాల వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారని 6,500 ఎకరాలలో టమాటా సాగు సంవత్సరమంతా సాగు చేస్తారని దీంతో పాటు ఆలు సాగు కూడా ఎక్కువగా ఉంటుందని , తరువాత బీన్స్ సాగు లో కలదని వీటితోపాటు పూల సాగు కూడా ఇక్కడ ఎక్కువగా కలదని, పండ్లు, కూరగాయలు ,పూలు ఎక్కువగా బెంగళూరుకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు. జరుగుతోందని తెలిపారు. కడా పీడీ మాట్లాడుతూ ఆగస్టు 10 వ తేదీన కుప్పం కడా కార్యాలయంలో రైతులు బ్యాంకర్ల ద్వారా రుణాలు పొందేందుకు ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తికి సంబంధించిన వివరాలు, ఆదాయ మార్గాలు, ఏ ప్రాజెక్టు ద్వారా వారు అభివృద్ధి చెందాలి అనుకుంటున్నారో ఈ అంశాలన్నింటి తో కూడిన వివరాలతో ఉదయం 10 గంటలకు నుండి కార్యాలయపు పనివేళల్లో కడా పీడీ ని కలవవచ్చునని తెలిపారు. మొదట కుప్పంలో పండించే పండ్లు, కూర గాయలతో మనం చేయు దగ్గ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ప్రాసెస్ చేసి, మార్కెట్ చేసే అంశంపై పరిశీలించారు, అనంతరం ఎగుమతి చేయడం మంచిదని ఆ దిశగా అందరూ కలిసి పనిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు, ఏపీఎంఐపి పిడి బాల సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ ఎ డి కోటేశ్వరరావు, నాయకులు మునిరత్నం, సోలార్ కు సంబంధించి శ్రీ టెక్నాలజీస్ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఆనంద్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

మినీ గోకులాల నిర్మాణాలకు దరఖాస్తుల ఆహ్వానం


అసిస్టెంట్ డైరెక్టర్ ఏహెచ్ శ్రీనివాసులు నాయుడు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని సన్న కారు రైతులు వారి పొలాల వద్ద గ్రామాల్లోపై మినీ గోకులాల నిర్మించుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమల పశు వైద్య సంచాలకులు శ్రీనివాసులు నాయుడు తెలిపారు. బుధవారంయ ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం బీపీఎల్ రైతులకు మినీ గోకులాలు, ఆవుల, గొర్రెల షెడ్లు, కోళ్ల షెడ్లు రాయితీపై నిర్మించు కునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఇందులో మొదటి ప్రాధాన్యతగా ఎస్‌సి, ఎస్‌టిలకు, వితంతువులకు మొదటి ప్రాధాన్యతగా మంజూరు చేస్తామని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా మినీ గోకులాల నిర్మాణాలు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తుందని,10 శాతం మార్జిన్ అమౌంట్ రైతులు చెల్లించి జాబ్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ జిరాక్స్ కాపీలను ఏహెచ్‌ఎస్, రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి అందించాలని తెలిపారు. ఇందులో రెండు ఆవులకు, నాలుగు ఆవులకు, ఆరు ఆవులకు ఒక్కో రైతుకు వారి మినీ గోకులాల యూనిట్లు ఉంటాయని వారికి ఉన్న పశువుల సంఖ్య ఆధారంగా వారికి ఏది అవసరమో అది ఎంపిక చేసుకొని దానికి తగిన మార్జిన్ మనీ చెల్లించి దరఖాస్తు అందిస్తే పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేస్తామని ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమల, సదుం, రొంపిచర్ల, పులిచెర్ల మండలాలలోని రైతులు కూడా ఆయా మండలాల పరిధిలోని ఏ హెచ్ ఎస్ మరియు రైతు భరోసా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

పోస్ట్ ఆఫీసు ఏర్పాటు చేయండి..

ప్రజాశక్తి -గుడిపల్లి: ఓయన్ కొత్తూరు పంచాయతీకి ఇంతవరకు ఎలాంటి పోస్ట్ ఆఫీస్ సముదాయం లేని కారణంగా పక్కన ఉన్న తమిళనాడు బార్డర్ వేపనపల్లి పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లాల్సి వస్తోందని ఓయన్ కొత్తూరు పంచాయతీకి సంబంధించిన ఏవైనా ఉద్యోగ అవకాశాలు స్పీడ్ పోస్ట్ ద్వారా అపాయింటుమెంటు లెటర్స్ వస్తే వ్యక్తులు వేపనపల్లి పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లి వచ్చే లోపు ఈ అపాయింటుమెంట్ కాల వ్యవధి ముగిసిపోతోందని దీని వల్ల నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని గుడిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు రామచంద్రుడు పేర్కొన్నాడు. ఈ మేరకు రామ చంద్రుడు బుధవారం కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. కలెక్టర్‌కు విషయం క్లుప్తంగా వివరించారు. తక్షణమే పోస్టల్ డిపార్ట్మెంటుకు సిఫారసు చేస్తూ పోస్టు ఆఫీసు కేంద్రాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఉత్తర్వు లు జారీ చేశారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకుడు

పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వాహనాలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పర్యావరణ పరిక్షణ కోసం ఎలక్ట్రికల్ వాహనాలు వాడాలని చిత్తూరు ఎంఎల్‌ఏ గురజాల జగన్మోహన్ సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండీ ఎడిఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్స్‌ను పరిచయం చూస్తూ అవగాహన ర్యాలీని ఎంఎల్‌ఏ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు పర్యావరణ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అనేక దేశాలు పర్యావరణ పరిక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. చిత్తూరులో మొట్టమొదటి సారిగా పర్యావరణ పరిక్షణ కోసం ఎడిఎంఎస్ విద్యుత్‌తో నడిచే వాహానాలను పరిచయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిక్షణ కోసం కృషి చేయా లన్నారు. చిత్తూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు సురక్షితమైన చిత్తూరుగా మార్చేందుకు తన కృషి చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఎస్ నిర్వాహకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఆదాయం రూ.15.50 లక్ష

ప్రజాశక్తి -కార్వేటినగరం: స్కంధ పుష్కరిణి సమీపంలోని కుమారగిరిపై వెలసి ఉన్న వళ్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ ఆదాయ రూ. 15లక్షల 50 వేల 098 వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో కృష్ణనాయక్ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవొ మాట్లాడుతూ తలనీలాలు వేలం పాట ద్వారా రూ. 1 లక్ష 25 వేలు, తాత్కాలిక హుండీ ద్వారా రూ. 3లక్షల 16 వేల 771, అదే విధంగా శాశ్వత హుండీ ద్వారా రూ.64 వేల 775, సేవా టికెట్లు ద్వారా రూ.6 లక్షల 20 వేల 620, దాతల వితరణ ద్వారా రూ.4లక్షల 22 వేల 932 లు ఆలయానికి ఆదాయం వచ్చిందన్నారు. ఈ మొత్తంతో ఆలయ అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ అధ్యక్షుడు రవియాదవ్, ఏఎస్.ఐ మునిక్రిష్ణ, పలువురు పాల్గొన్నారు.

కబ్జా స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డివో

ప్రజాశక్తి -పుంగనూరు: వైసీపీ నేతలు దౌర్జన్యం చేసి మా స్థలాన్ని కబ్జా చేశారని రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ ఆర్‌పిసి ఫోడియాకు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ప్రైవేటు బస్టాండ్ సమీపంలో ఉన్న స్థలాన్ని పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ బుధవారం స్థలాన్ని పరిశీలించారు. మదనపల్లి సబ్ సబ్ కలెక్టరేట్ దగ్ధం కేసులో రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ ఆర్ పి సిసోదియా మదనపల్లి ని సందర్శించిన సమయంలో కబ్జా స్థలాలపై బాధితులు క్యూ కట్టి అర్జీలు అందించారు. అందులో భాగంగానే పుంగనూరు బస్టాండ్ లో కోట్లాది విలువ చేసే స్థలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని ఆర్యవైశ్య కులానికి చెందిన ఓ మహిళ వినతి అందించింది. దీనిపై పలమనేరు ఆర్డిఓ స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. దీనిపై స్థానికులను కూడా విచారించారు. రోడ్డు వేసిన స్థలంలో ఉబేదుల్లా కాంపౌండ్, ఏటిగడ్డ పాళ్యం, రహమత్ నగర్ వెళ్లేందుకు రోడ్డు అదేనని స్థానికులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అదే రూటులో మసీదుకు వెళ్ళడానికి కూడా రోడ్డు అదేనని ఆయనకు తెలిపారు. 30 సంవత్సరాల గా ఇదే దారిలో వెళు తున్నామనితెలిపారు.రోడ్డు కొత్తగా వేసింది కాదని గతంలో ఉన్నదాని పైనే రోడ్డు చెప్పారు.ఈ విషయమై కోర్టులో కేసు నడుస్తుందని కోర్టు తీర్పును బట్టి చేయాల్సి ఉంటుందని ఫిర్యాదు రాలుకి చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివయ్య, ఏఈ కృష్ణ కుమార్, టి పి ఓ,మున్సిపల్ సర్వేయర్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు అధికం: ఎంఎల్‌ఏ

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: చిత్తూరు పరిసర ప్రాంతాల్లో రానున్న రోజుల్లో వచ్చే కంపెనీలతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చిత్తూరు ఎంఎల్‌ఏ గురజాల జగన్మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక సావిత్రమ్మ డిగ్రీ కళశాల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు నగరం చెన్నై, బెంగుళూరుకు సమీపంలో ఉండటం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే అనేక మంది పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఇక్కడే పుట్టాం ఇక్కడే పెరిగామని, ఇక్కడే చదివామని ఉద్యోగం కూడా ఇక్కడే చేద్దాం అనే పిలుపుతో చిత్తూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, యువతకు ఉపాధికల్పించడంతో తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అందు కోసం కొత్త కంపెనీల ఏర్పాటును ప్రొత్సహించి ఉద్యగ అవకాశాలను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజి ఎంఎల్‌ఏ వెంకటేశ్వరచౌదరి, గాంధీ మాజీ మేయర్ కఠారి హేమలతతో పాటు సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థునులు పాల్గొన్నారు. మహిళా వసతి గృహ నీటి సమస్యను ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకురాగా నీటి బోరును మంజూరు చేయడంతో పాటు పైపులైన్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారు.

ముఖ్యమంత్రికి రెస్కో ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి -శాంతిపురం : కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో నూతనంగా నియామకులైన 121 మంది పర్మినెంట్ ఉద్యోగస్తుల లో 40 మంది పర్మినెంట్ ఉద్యోగస్తులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విన్నవించుకున్నారు. వైసిపి ప్రభుత్వంలోని పాలకవర్గం చేపట్టిన నియమకాలపై గత నెల రోజులుగా జరుగుతున్న విచారణ, నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలు, అభద్రత గురించి వారికి తెలిపారు. విషయంపై స్పందిస్తూ తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

'యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు'

ప్రజాశక్తి -వి కోట : మండల పరిధిలోని ఉద్యాన రైతులు మామిడి సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించి రైతులు లాభపడవచ్చని ఉద్యాన శాఖ అధికారులు లక్ష్మీప్రసన్న తెలిపారు. మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో బుధవారం క్షేత్రస్థాయిలో మామిడి సాగు రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మామిడి రైతులు పాల్గొన్నారు.రైతు పండించే పంటల్లో రైతులకు మెలుకువలు తెలిపారు.

సమస్యను పరిష్కరించండి..

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం నియోజకవర్గ గుడుపల్లి మండలం గుండ్లసాగరం గ్రామానికి చెందిన ఈశ్వర రావు కుటుంబ సభ్యులతో సహా ఆత్మహత్యే శరణ్యం అని ఆవేదన చెందారు. బుధవారం కుప్పం మండలంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాధాబాయి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబం గుండ్లసాగరం గ్రామపంచాయతీ పరిధిలో గత పది సంవత్సరాలుగా జీవిస్తున్నామని తెలిపారు. ఎంతో ఆనందంగా సాగుతున్న వారి కుటుంబంలో గత ఐదు సంవత్సరాలుగా అలజడి మొదలైంది అన్నారు. తమ ఇంటి నిర్మాణ పనులలో భాగంగా కుప్పం పట్టణం అనిమిగానిపల్లి ప్రాంతానికి చెందిన ఆర్ముగం తమకు పరిచయమైనట్టు తెలిపారు. అప్పటికే తన భార్య రాధా బాయ్ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగిగా మంచి జీతభత్యాలు తీసుకుంటూ ఉద్యోగం చేస్తున్న తన భార్యను ఆర్ముగం ప్రలోభ పరచుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నట్టు ఆరోపించారు. ఈ క్రమంలో తరచూ తన భార్యకు సర్ది చెప్పడానికి ప్రయత్నించిన ప్రతిసారి తమ మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక తన భార్య సంపాదన తోపాటు తన సంపాదన, రాధాబాయి తల్లి పెట్టిన సొమ్ము మొత్తం తీసుకెళ్లి రాధాబాయి ఆర్ముగం చేతికి ఇచ్చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం గత రెండు సంవత్సరాలుగా తన భార్య తన ఇంటికి రావడం లేదని, దీంతో పిల్లలు తల్లిపై బెంగతో నిద్రాహారాలు మాని రోదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలను తెలియజేస్తూ గతంలో పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని అయినా తమకు న్యాయం జరగలేదన్నారు. అధికారుల వారు తమ పరిస్థితులను అర్థం చేసుకొని తన భార్యను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా చర్యలు చేపట్టడంతో పాటు ఆర్ముగం తన కుటుంబ సభ్యుల జోలికి రాకుండా అధికారులు చట్టరీత్యా చర్యలు చేపట్టాలని కోరమన్నారు.

నేడు 'డయల్ యువర్ ఎమ్మెల్యే'

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఎమ్మెల్యే'ను నిర్వహిస్తామని నగర కమిషనర్ డాక్టరు జె అరుణ తెలిపారు. 'డయల్ యువర్ ఎమ్మెల్యే'లో నియోజకవర్గ ప్రజలు ఉదయం 10గంటల నుంచి 11 గంటల మధ్య ఫోన్ నెంబర్ 9849907885 కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు నగరపాలకతో పాటు చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధి కారులు హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల స్థితికి సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కుప్పంటౌన్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింకా లక్ష్మీ నారాయణ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల పరిధిలో వృక్ష శాస్త్ర విభాగంలో ఒకటి, గణిత శాస్త్ర విభాగంలో ఒకటి చొప్పున మొత్తం రెండు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలవారు వృక్ష శాస్త్రం, గణిత శాస్త్రం లో మాస్టర్ డిగ్రీతో పాటు ఎపిసెట్, యూజీసీ నెట్ లేదా పిహెచ్‌డి అర్హత కలిగి ఉండాలని సూచించారు. మాస్టర్ డిగ్రీలో 55 శాతం మార్కులపై అర్హతలు కల్గి వున్నవారు మాత్రమే ఈ ఉద్యోగాలకు అర్హులు అన్నారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు 11, 2024వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేది దరఖాస్తు చేసుకోవాలని, 13వ తేది ఇంటర్వ్యూ, నియామక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా కానీ, లేక నేరుగా కళాశాలలో గాని అందించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440044562, 9963699446 ఫోను నెంబర్లను సంప్రదించాలన్నారు.

పారిశుధ్య పనులు ముమ్మరం


పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి నాగభూషణం

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం తమ్మినాయుని పల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పారిశుధ్య పనులు పంచాయతీ కార్యదర్శి నాగ భూషణం ఆధ్వర్యంలో ఈవోఆర్‌డి లక్ష్మీదేవి పర్య వేక్షణలో నిర్వహించారు. కోట గుండ్ల పల్లి, తమ్మి నాయుని పల్లి గ్రామాలలో దోమలు ప్రబలకుండా మిలాథిన్ ద్రావణాన్ని ఇళ్లలో, పశువుల పాకలలో, పేడ దిబ్బలపై, మురుగునీటి కాలువలలో స్ప్రే చేయించారు. మురుగు నీటి కాలువలను శుభ్రం చేయించారు. కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది జయలక్ష్మి, మలేరియా అధికారి, ఎమ్ ఎల్ హెచ్‌పి భావన, ఆశ కార్యకర్తలు డెంగ్యూ నివారణ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వ హించి వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు: ఏవో



ప్రజాశక్తి -బంగారు పాళ్యం: ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ తప్పదని ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీధర్ అన్నారు. బుధవారం గృహ నిర్మాణ శాఖలో ఏఈగా పని చేస్తున్న గుణశేఖర్ రెడ్డి ఉద్యోగ విరమణను మండల కార్యాలయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగికి ఉద్యోగంలో చేరినప్పుడే విరమణ తేదీ నిర్ధారణ అయిపోతుందని ఈ మధ్యకాలంలో ప్రజలకు చేసి ఉండే సేవలు ద్వారా మన్ననలు పొందుతారన్నారు అనంతరం ఆయనను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హరి ప్రసాద్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీర్లు, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్లను వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: క్లాప్ ఆటో డ్రైవర్లకు 10 నెలల జీతాల మంజూరు చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏఐటియుసి నేతలు వినతి పత్రం అందించారు. చిత్తూరు నగర పాలక సంస్థ పారిశుద్ధ్యం విభాగంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర పథకం ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడానికి చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్యం విభాగంలో రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా టెండర్ తీసుకొని 12 మంది క్లాప్ ఆటో డ్రైవర్లు విధులు నిర్వహిస్తూ ఇంటింటా చెత్త సేకరిస్తున్న 2023 సెప్టెంబర్ నెల నుండి 2024 జూలై నెల వరకు 10 నెలలు జీతాలు రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ యాజమాన్యం చెల్లించకపోవడాన్ని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ నాగరాజు తీవ్రంగా దుయ్యబట్టారు. వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు.

గతంలో ఎలాంటి అభివృద్ధి లేదు : మునిపల్ ఛైర్మన్

ప్రజాశక్తి -పుంగనూరు: 'మా పాలకవర్గానికి ముందు పుంగనూరు మున్సిపాల్టీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని గత ప్రభుత్వంలో కొంత అభివృద్ధి జరిగిందని మున్సిపల్ ఛైర్మన్ హలీం బాష తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధన సర్వసభ్య సమావేశం బుధవారం ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభానికి మునుపు కొంత ఉత్కంఠ నెలకొంది. కౌన్సిల్ సభ్యులందరూ హాజరవుతారా? లేక ఇటీవల టిడిపిలో చేరిన కౌన్సిలర్లు మాత్రం హాజరవుతారా? అనే ప్రశ్న మాత్రం తలెత్తింది. అయితే సమావేశం ప్రారంభ సమయంలో మాత్రం టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించుకున్న కౌన్సిల్ సభ్యులు మాత్రం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తారని ఆశతో పుంగనూరు మున్సిపాలిటీ అభివృద్ధి కి దిశగా నాతో కలిసి కొందరు కౌన్సిల్ సభ్యులు నిర్ణయం తీసుకున్నారన్నారు. కౌన్సిల్ సమావేశానికి 31 కౌన్సిల్ సభ్యులు ఉండగా12 మంది కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశంలో కోరం ఉండడంతో అజెండాను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు 8 వ వార్డు కౌన్సిలర్ ఎం రామకృష్ణంరాజు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో నడిపించే సత్తా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వుందన్నారు. ప్రభుత్వ పథకాలు కానీ, మున్సిపాలిటీలో అభివృద్ధి గాని వారితోనే సాధ్యమవుతుందన్నారు. పుంగనూరు మున్సిపాల్టీలో గతంలో వారపు సంత, గేటు వసూలు లీజుకు తీసుకున్న వారి వద్దఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్నాయని వాటిని మున్సిపల్ అధికారులు వసూలు చేయాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది వారపు సంత, గేటు వసూలు, టాయిలెట్స్ నిర్వహణ తదితర పనులకు సంబంధించి నిబంధనలు కచ్చితంగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో గేటు వసూలు బకాయి ఉన్న వారి వద్ద నుండి 8 లక్షలు వసూలు చేశామని చెప్పారు. అంతేకాకుండా బకాయి మొత్తాన్ని వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

తిరగబడ్డ పుంగనూరు

పుంగనూరు మున్సిపాలిటీలో వైసిపి పాలకవర్గం వుంది. అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో. పుంగనూరు మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులందరూ ప్రజా సమస్యలపై మాట్లాడడం కానీ వాటి గురించి తెలుసుకోవడం కానీ పూర్తిగా మానివేసి వారి సొంత పనులు చూసుకోవడంపై నిమగ్నమయ్యారు. 31 మంది కౌన్సిలర్లు ఇప్పటి వరకు జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో కనీసం అజెండా చదివి చర్చించిన దాఖలాలు లేవు. సమావేశానికి రావడం అజెండా ఏకగ్రీవంగా చెప్పడం వారు వెళ్లడం జరిగేది. అలాంటిది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పుంగనూరు మున్సిపాలిటీలో గతంలో ఎప్పుడూ జరిగిన పరిణామం ప్రస్తుతం చోటుచేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాషా కాకుండా మరో 11 మంది కౌన్సిలర్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా బాబు ఇంటి వద్దకు వెళ్లి పార్టీలో చేరుతున్నట్లు ఆయన సమక్షంలో ప్రకటించుకున్నారు. పట్టణంలో ఇది పెద్ద చర్చనీయాంశం అయ్యింది. మిగిలిన 20 మంది కౌన్సిలర్లు అయోమయంలో పడ్డారు. కౌన్సిల్ సమావేశానికి వైస్ చైర్మన్లు ఇద్దరూ గైర్హాజరయ్యారు.

